## అడల్ట్స్ ఓన్లీ!

# మధురాతి మధురం

**–'అభిమన్యు'**

సాయం సమయం. నిండు చూలాలిలా నల్లని మబ్బుల తో ఆకాశం. ఏ క్షణంలోనైనా వర్షం పడేట్టుగా ఉంది. వాతావరణంలో మార్పు వచ్చింది. చల్లని గాలులు వీస్తున్నాయి.

సన్నని చినుకుల ప్రారంభమయ్యాయి. దానికి తోడు చల్లటిగాలి. గాలికి చినుకులు విరిగి తుంపర్లుగా పడుతున్నాయి.

అటువంటి వాతావర ం అంటే రమ్యకి చాలా ఇష్ట ం. సన్నని వానలో తడవడం అంటే మరీ ఇష్టం. టువంటి థ్రిల్స్ ఎన్నిసార్లు అనుభవించినా తనివితీరదు ఆమెకు.

అప్పుడే స్నానం చేసి చ్చి, అద్దంలో పొందికైన తన అవయవ స పదను తనివి తీరా చూసుకుని, మురిసి ోతూ లైట్ ఆకాశపురంగు చీర, జాకె ధరించి డాబామీదకి వెళ్లింది రమ్య.

అది ఊరుచివర కొత్తగా కట్టిన డబుల్ బెడ్‌రూమ్ హౌస్. నూతన దంపతులైన



సాగర్, రమ్య ఆ ఇంటిని అద్దెకు తీసుకున్నారు.

రమ్య శంఖంలాంటి తన మెడను ఆకాశం వైపు చాపి డాబామీద ఆ సన్నని వానలో తడుస్తూ తిరగసాగింది. వాన తుంపర్లు మోము మీద పడుతుంటే ఆమె మురిసిపోతుంది. ఆ సన్నని వానకి ఆమె ధరించిన స్లీవ్‌లెస్ జాకెట్ తడిసి బ్రా లేకపోవడంతో ఆరోగ్యవంతమైన ఆమె సంపద అస్పష్టంగా గోచరిస్తోంది.

ఆఫీస్ నుంచి అప్పుడే వచ్చిన సాగర్ డాబా మీద పచార్లు చేస్తున్న రమ్యను చూసి నెమ్మదిగా, శబ్దం కాకుండా వచ్చి...చూడగానే ఎక్కడికో తీసుకుపోయే చిన్నగా మడత పడిన ఆమె నడుంను రెండు చేతులతో పట్టుకుని సుతారంగా తన వైపుకి హత్తుకున్నాడు.

ఊహించని ఈ పరిణామానికి కాస్త అదిరిపడిన రమ్య తలతిప్పి చూసింది. నవ్వుతూ సాగర్. అతని చేతుల్లో ఆమె నడుం.

"మనం ఎక్కడున్నాం.. ..!?" చిరుకోపం నటిస్తూ రమ్య.

"మన ఇంటి డాబా మీద"

"తమరు చేస్తున్న ఈ పని అందరూ చూడాలా...!?"

"ఈ పంచభూతాల సాక్షిగా నిన్ను పరిణయమాడాను. చూస్తే చూడనీ..." ధీమాగా అన్నాడు సాగర్.

"అబ్బా! వదలండి...!"

"వదలడం కోసం పట్టుకోలేదోయ్! అలా చూడు ఎంత పెద్దవానో అంచెలంచెలుగా వస్తుంది..." అని రమ్యను లోపలికి తీసుకుపోయాడు సాగర్. మరుక్షణం పెద్ద వర్షం మొదలైంది.

అందానికి మారు పేరైన ఆమె మోమును తన రెండు చేతుల్లోకి తీసుకుని ఫాల భాగం మీద ముద్దాడాడు. కలువ రేకుల్లాంటి కనులను... కెంపులకు నిలయమైన చెంపలను ముద్దాడాడు. మధురాలందించే అధరాలను మరింత తమకంతో ముద్దాడి...మరుక్షణం ఉన్నతమైన ఆమె వక్షస్థలం మీద చెంప నాన్చి...రెండు చేతులతో నడుం పట్టుకుని బలంగా తనవైపు హత్తుకున్నాడు సాగర్.

"హబ్బా!" అని మత్తుగా మూలిగింది రమ్య.

"రమ్యా! నా అంతటి అదృష్టవంతుడు ఈ ప్రపంచంలో ఉండడేమో...!"

"ఏం..!?"

"అప్సరసలాంటి భార్య... అంతకు మించిన ఈ సుఖం...మరి, ఈ సుఖం కోసమే కదా విశ్వామిత్రుడు సర్వం వదులుకున్నాడు...."

"అయితే దీన్ని ప్రేమ అంటారా...? మోహం అంటారా?"

"ప్రేమతో కూడుకున్న మోహం అంటారు...." అని రమ్యను మాట్లాడనివ్వకుండా తన పెదవులతో ఆమె పెదవులను మూసేశాడు.

అలసి సేదదీరుతున్న సాగర్ గుం ెల మీద తల ఆన్చి చెమటతో తడిసిన అతని గుండెల మీది వెంట్రుకలను సు ారంగా మునివ్రేళ్లతో లాగుతూ ''ఇంతకీ మీరు నన్ను ప్రేమిస్తున్నారా..? ి మిస్తున్నారా....?'' అని అడిగింది రమ్య.

'' ఈ ప్రశ్న అడగడం ఇది ఎన్నోసారి....!?'' ఎటువంటి అచ్ఛాదన లేని ఆమె వీపును పాముతూ అడిగా సాగర్.

''మీరు సమాధానం చెప్పేవ హూ అలా అడుగుతూనే ఉంటాను...'' అని అతని గుండెల మీద చిన్నగా గు తూ అంది రమ్య.

''అయితే ...లే...'' అని సా ర్ బాత్రూమ్‌లోకి దూరాడు.

షవర్ క్రింద తడుస్తూ రమ్య ో పరిచయం, పరిణయం గుర్తుకి తెచ్చుకున్నాడు సాగర్.

★★★

శ్రీవారి బ్రహ్మోత్సవాలు.

తిరుమలలో ఉంటున్న అక్క ర్య, బావను చూద్దామని బయలుదేరాడు సాగర్.

రైళ్ళు, బస్సులు రద్దీగానే ఉ న్నాయి. మామూలు రోజుల్లోనే తిరుమల రష్‌గా ఉంటుంది. అలాంటిది బ్ర హ్మోత్సవాలలో అసలు చెప్ప నక్కరలేదు.

తిరుపతిలో ట్రైన్ దిగి కొండ మీదకి బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న బస్సు ఎక్కి కిటికీ వైపున సీట్‌లో కూర్చున్నాడు సాగర్.

బస్సు బయలుదేరబోతుండగా నడివయస్సుగల దంపతులు, మెరుపు తీగెలాంటి అమ్మాయి ఎక్కారు. ఆ దంపతులిద్దరూ సాగర్ ముందున్న సీట్‌లలో కూర్చున్నారు. ఆ మెరుపుతీగెకు సీట్ లేదు. సాగర్ ప్రక్క సీట్ ఖాళీ... కూర్చోవడానికి సంశయిస్తోంది.

''అక్కడ కూర్చో అమ్మా యి, బస్సు కదిలిపోతుంది...'' అని ఆ నడివయస్సావిడ అనగానే ఆ మెరుపు తీగె సాగర్ ప్రక్కన కూర్చుంది. ఆ దంపతులు ఈ తీగె తల్లిదండ్రులని సాగర్‌కి తర్వాత తెలిసింది.

బస్సు బయలుదేరింది. తనను తాకకుండా ఒదిగి కూర్చున్న ఆమె వైపు క్రీగంట చూస్తున్నాడు. పట్టణ సరిహద్దులు దాటి తిరుమల కొండ ఎక్కడం ప్రారంభించింది బస్సు.

చల్లని గాలి కిటికీ గుండా వచ్చి ఒళ్ళు జలదరింపచేస్తోంది. కావాలనే ఇటు తిరిగి ఆ మెరుపు తీగె వైపుచూసి స్థాణువైపోయాడు సాగర్.

ఆమె చాలా అందంగా ఉంది. గ్రే కలర్ చుడీదార్‌లో చూడడానికి చూడ ముచ్చటగా ఉంది. గాలికి ఎగురుతున్న నల్లని ముంగురులు చంద్రబింబం లాంటి ఆమె మోమును ముద్దాడుతుంటే...

పిల్ల మేఘాలు చిలిపిగా చంద్రుని చుట్టూ చేరి సరసాలాడుతున్నట్లుగా ఉంది.

సాగర్ ఆమె వైపు చూడగానే ఆమె కూడా సాగర్‌వైపు చూసింది. ఇద్దరి చూపులు లిప్తపాటు కలుసుకున్నాయి. ఈలోగా బస్సు మలుపుతిరగడంతో బ్యాలెన్స్ తప్పి ఆమె మీదికి జరిగాడు సాగర్. ఆ జరగడం తన భుజంతో ఆమె భుజాన్ని, గుండెల్ని రాసుకుంటూ ఆమె ఒడిలో పడలేదుగాని... పడినంత పనైంది.

''సారీ...!'' అంటూ గబుక్కున లేచాడు. అలా లేవడం వలన ఆమె గుండెల మీది చున్నీ సాగర్ షర్ట్- బటన్‌కి చిక్కుకుని ఆమె ఎత్తయిన వక్ష స్థలాన్ని బట్టబయలుచేసింది. మరు క్షణం ఆమె తన చున్నీ లాక్కొని కప్పుకుంది- సాగర్ వైపుకొరకొరా చూస్తూ.

సాగర్‌కి ఈ ప్రయాణం చాలా థ్రిల్‌గా ఉంది. ఆ మెరుపుతీగెను రాసుకుంటూ ఉంటే అతని నరాలు 'జివ్వు'మని రాగాలు పలుకుతున్నాయి. రక్తం 'సలసల'మని కాగుతున్నట్లు అనుభూతి. ఒక్కోసారి మలుపుల్లో ఎటువంటి 'జర్క్'లు లేకపోయినా సాగర్ కావాలనే ఆమె మీద పడడం...ఆమె తీక్షణ చూపులకి గురికావడం...

టూత్ పేస్ట్ అడ్వర్‌టైజ్‌మెంట్‌లోలా సాగర్ పళ్ళికిలించి 'సారీ' చెప్పడం. ఇలా ఏ ఐదారుసార్లో 'సారీ' చెప్పడం జరిగిపోయింది.

బస్సు తిరుమలలో ఆగింది.

బిలబిలమంటూ అందరూ దిగిపోయారు.

''క్వార్టర్ ఏమైనా రిజర్వు చేయించుకున్నారా...?'' అని ఆ మెరుపు తీగె తల్లిదండ్రులను అడిగాడు సాగర్.

ఎవరో డోనర్ రాసి ఇచ్చిన లెటర్ ఉందని చెప్పారు. అయితే బ్రహ్మోత్సవాల టైంలో భక్తులు చాలా మంది వస్తారు. కాబట్టి ఎవరి రికమండేషన్

# బాల్‌తో బాక్ పెయిన్ ి ాయం

ఆఫీసులలో కుర్చీల్లో కూర ని కంటిన్యూస్‌గా వర్క్ చేసేవారికి ఒక వయ వచ్చాక వెన్ను నొప్పి రావటం ప్రస్తుతం సర్వసా రణం అయిపోయింది. అయితే స్కాట్‌లాండ్ ి జోనాకు చెందిన ఫిట్‌నెస్ కంపెనీ వారు 2 ఇంచ్‌ల బాల్స్‌ను సప్లయ్ చేస్తున్నారు. కు ర్చోడానికి అనువుగా డిజైన్ చేయబడిన ఈ బాల్ ఖరీదు 2000 రూపాయిలు. స్లైట్‌గా బౌన్సింగ్ మూవ్‌మెంట్



వుండటం వల్ల కాళ్ళు అటు ఇటు దపడానికి అనువుగా వుండి స్ట్రెస్ తగ్గుతుం . ఈ బాల్స్ వల్ల వెన్ను, మెడ, కాళ్ళు తదితర నొ ులు గణనీయంగా తగ్గుతాయిట. ఇప్పటికే అమెరికాలో దాదాపు మూడు వందల కంపెనీలు ఈ బాల్ కుర్చీలను కొనుగోలు చేశాయి.

# బెస్ట్ పిల్లో

పిల్లో లేకపోయినా, సరిగా లేకపోయినా నిద్రపట్టదు. ఇక బ్యాక్ పెయిన్, నెక్ పెయిన్‌తో బాధపడేవారి అవస్థలు వర్ణనాతీతం. ఈ కొత్తరకం



పిల్లోతో ఆ అవస్థలన్నీ తప్పినట్టే. ఓ బాణం లాంటి టై ఆకారంలో లభించే ఈ పిల్లో భుజాల దగ్గరే కేవలం ఒత్తిడి అంతా ఉండనీక బాడీ అంతా డిస్ట్రిబ్యూట్ చేస్తుంది. పిల్లో లోపల వుండే స్పీకర్ ద్వారా రిలాక్స్ అయ్యేందుకు కావాల్సిన మ్యూజిక్ విన్పిస్తుంది. అంటే ఆ రిలాక్సేషన్ మ్యూజిక్ వింటూ నిద్రపోవచ్చున్నమాట.

-ఆదెళ్ళ

చెల్లదనే విషయం వారికి తెలి యదు. ఆ విషయం మరో అరగంటలో వారికి తెలిసింది.

'ఇప్పుడెలా..? ఎలా..?' అని వాళ్ళు మథనపడ్తుంటే .సాగర్ వాళ్ళ బావ గారికి ఫోన్ చేసి మాట్లాడా వాళ్ళ బావగారు అక్కడ సివిల్ ఇంజనీర్.

మరో అరగంటలో వాళ్ళ ు క్వార్టర్‌లో దించి...'' ారు రిఫ్రెష్ అయి ఉంటే సాయంత్రం నేను వ ్రీవారి దర్శనానికి తీ ుకువెళ్తాను'' అని చెప్పాడు సాగర్.

''మంచిది బాబు...'' అని ఆ తల్లిదండ్రులు అనగానే 'థ్యాంక్సండీ...' అని చిన్నగా నవ్వింది ఆ మెర పుతీగె.

''మీ పేరు చెప్పలేదు...'' ఆమెనే చూస్తూ అడిగాడు

''రమ్య'' అని, శబ్దం రా ుండా నవ్వింది.

ఆ నవ్వుకి సాగర్ మతిపో యింది.

అన్యమనస్కంగా అక్కడ ుంచి కదిలాడు బావగారి ంటికి.

ఆ సాయంత్రం ఆరు గం ంటకల్లా సాగర్ వచ్చాడు. సాగర్ రాకని చూసి ఆ దంపతులు ''రా బాబు! ు కోసమే చూస్తున్నాం...'' అన్నారు. రమ్య చిన్నగా నవ్వింది. ఆ నవ్వు చ ు సాగర్‌కి.

సాగర్ తన బావగారి సిఫా ర్సుతో త్వరగా శ్రీవారి ద ్శనం అయ్యేట్టుగా చూసాడు. శ్రీవారి దర్శనం అయ్యాక భక్తజన సంద ోహంతో...విద్యుత్ దీపాలతో ధగధగా వెలిగిపోత ున్న తిరుమల నగరిని రాత్రి పన్నెండు గంటల వరకూ చూపించాడు.

ఈ సందడిలో సాగర్, ర ్య కాస్త దగ్గరయ్యారు.

సాగర్ కావాలనే ఆమెను ఏదో వంకతో తొక్కుతుం ేవాడు. మొదట్లో రమ్య కోపంగా చూసినా తర ్వాత చల్లబడిపోయింద

ఆ రాత్రి వారితోపాటు వ ారి క్వార్టర్ వరకూ తోడు ా వెళ్ళాడు. చొర వగా రమ్య చేతిని తన చేతి ోకి తీసుకుని చిన్నగా ముద్దాడి- 'ఐ లవ్ యూ...' అని ఆమె కళ్ళలోకి చూసాడు.

రమ్య కళ్ళతో నవ్వి లోనికి వెళ్ళిపోయింది.

ఇది జరిగిన రెండు నెలల సాగర్-రమ్యకి పెద్దల స ంక్షంలో ఘనంగా వివాహం జరిగింది.

ఆడపిల్ల వారింట్లో మూ ు రాత్రులు ముచ్చటగా గడిచిపోయాయి. నాలుగో రాత్రి కోరిక తీరి ర ్య వైపు తృప్తిగా చూస్తున్న సాగర్‌ని అడిగింది రమ్య..

''మీరు నన్ను ప్రేమిస్తున్నా రా...? కామిస్తున్నారా..?'

ఆ ప్రశ్నకు సమాధానం సా గర్ చెప్పలేదు. సమాధానం చెప్పేవరకూ వద లనంటుంది రమ్య.

బాత్రూమ్ తలుపులు 'ద ఢదబ'మని శబ్దం అయ్యే రకూ గతంలోనే వున్నాడు సాగర్.

★★★

సాగర్ ఆఫీస్ పనిమీద క్యా ంప్‌కి వెళ్ళి రెండు రోజులైంది. మరో రెండు రోజుల వరకూ రాడు ఈ రెండు రోజులు రమ్యకు. ఏ లా వుంది. ముఖ్యంగా రాత్రి వేళ బెడ్ మీద సాగర్ లేకపోవడంతో ఏదో తెలియని వెలితిగా వుంది. ప ్ని సుఖం ఈ రెండు రోజులు క వు అయ్యేసరికి ఆమె మనసు ంన సులో లేదు. తలంతా భారం! ... ఒళ్ళంతా నొప్పులుగా...నరా న్నీ తీపుగా ఉన్నాయి... బెడ్‌మీద దొర్లుతూ...దిండును గుండెలకదుముకున్నా తీరని తాపం.

నాలుగో రోజు సాయంత్రం క్యాంప్ నుంచి సాగర్ వచ్చేసరికి రమ్య హాలులో కూర్చుని టీవీ చూస్తోంది.

సాగర్‌ని చూసి జింక మీదకు దూకే పులిలా ఒక్క ఉదుటున కుర్చీ లోంచి లేచి సాగర్‌ని బలంగా కౌగలించుకుంది రమ్య.

''అబ్బా! ఎంత గాఢమైన ప్రేమో...! ఊపిరి ఆడడం లేదు...'' అన్నాడు సాగర్.

''ముందు స్నానం చేసి రండి, తర్వాత ఊపిరి ఆడకుండా చేస్తాను...'' అని సాగర్‌ని బలవంతంగా బాత్రూమ్‌లోకి తోసింది రమ్య.

సాగర్ స్నానం చేసి వచ్చేసరికి...

రమ్య తెల్లని దుస్తుల్లో అతిలోక సుందరిలా వెలిగిపోతోంది. సాగర్ బలంగా ఆమెను కౌగలించుకున్నాడు. ఆ కౌగిలికి ఆమె ఒళ్ళు నొప్పులు ఎగి రిపోయాయి...నరాల్లోని రక్తం 'జివ్వు'మని ప్రవహించసాగింది. 'అబ్బా' అని మత్తుగా మూలిగింది.

''ఏయ్! నా ప్రాణమా! ఈ నాలుగు రోజులు ఎలా ఉన్నావ్?''

''నరకంలో ఉన్నట్టుంది బాబు...''

''ఏమిటి! ఈ నాలుగు రోజులకే...!?''

''మీకేం ...బాగానే చెబుతారు. మీ సమక్షంలో స్వర్గం...మీ చేతుల్లో, చేతల్లో మధురమైన సౌఖ్యం. వీటిని అందించే మీకు దూరంగా ఒక క్షణం కూడా ఉండలేను...''

స్వేదబిందువులతో నిండిన రమ్య మోముపై చెదిరిన కురులను సవ రిస్తూ ''నా హృదయ వీణ ఈ నాలుగు రోజుల ప్రేమను, అభిమానాన్ని నాకందించి బాగా అలసిపోయింది...'' అని తేనెలూరు ఆమె పెదవులను సాగర్ ముద్దాడాడు.

అలసటతో మూసిన కనులు తెరవకుండానే చిన్నగా నవ్వింది రమ్య.

''నా అపరంజి బొమ్మా! ఇప్పుడు చెప్పు...దీన్ని ప్రేమ అంటారా...!? కామం అంటారా..!?''

కనులు తెరచిన రమ్య చిలిపిగా నవ్వుతూ తననే చూస్తున్న సాగర్ మోమును తన గుండెల్లో దాచుకుంది.

''భార్యాభర్తల మధ్య ఉండవలసింది ప్రేమతో కూడిన కామం. కామంతో కూడిన ప్రేమ కాదు. ప్రేమ శాశ్వతం. కామం అశాశ్వతం. భార్యాభర్తల మధ్య ప్రేమ వయస్సుతోపాటు పెరుగుతుంది. కామం తరుగు తుంది. వివాహం అయిన మొదట్లో దంపతులు 'సెక్స్'కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అది వారి తప్పుకాదు....వయసుది. ప్రకృతిలో మనమూ ఒక భాగ మేననే విషయం మరచిపోకూడదు....తెలిసిందా డియర్...!'' అని రమ్య మెడ వంపులో సాగర్ తన మోముతో చక్కిలిగింతలు పెట్టా డు.

రమ్య నవ్వుతోంది అందం గా...ఆహ్లాదంగా...వెన్నెల జాలు వారినట్లు..

సెలయేరు గలగలా పారిన ట్లు...చల్లని మలయమారుతం వీచి నట్లు...

ఆమె నవ్వులో అతను జలకా లాడుతున్నాడు.

★

